
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 259 | బుధవారం 9 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

- ప్రజలకు ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత
- ప్రజలకు వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయ్... భారం తగ్గించాలి
- పంటల సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి
- పేదలకూ నాణ్యమైన విద్య అందాలి... వారి భవిష్యత్ అందంగా ఉండాలి
- వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో - మిగతా3లో

# ప్రభుత్వాన్ని నిద్ర లేపడం కోసమే నా పర్యటన



- మామిడి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- కేజీ మామిడికి కనీసం రూ.12 దక్కేలా చూడండి
- చిత్తూరులో 76 వేల మంది మామిడి రైతులున్నారు
- వారి ఖాతాల్లో రూ.12 వేల చొప్పున జమ చేయాలి
- ఆ తర్వాత ప్రభుత్వమే మార్కెట్‌లో అమ్ముకోవాలి
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ సీఎం వైయస్ జగన్
- తీవ్ర కష్టనష్టాల్లో రైతాంగం

**(అంకుశం, బంగారుపాళ్యం, జులై 9):**

చిత్తూరు జిల్లాలో కేజీ మామిడికి కనీసం రూ.12 వచ్చేలా చూడాలని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడి రైతుల సమస్యలు ఆరా తీసేందుకు వస్తున్న తన పర్యటనను అడ్డుకునేందుకు ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసిందని, ఎక్కడికక్కడ రైతులను అడ్డుకోవడమే కాకుండా, ఎక్కడా లేని ఆంక్షలు విధించిందని ఆయన ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే మామిడి రైతులను ఆదుకోకపోతే, వారి తరఫున తమ పార్టీ పోరాడుతుందని, బంగారుపాళ్యం మార్కెట్‌యార్డు వద్ద మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ హెచ్చరించారు.

మీడియా మీట్‌లో వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..:

**అందుకే ఇన్ని వేల మంది!:**

ఎవరూ బయటకు తొంగి చూడకూడదు అని, రైతులు ఎన్ని అగచాట్లు పడుతున్నా కూడా, వాళ్ల జీవితాలు నాశనమైపోవాలి అని ఎందుకు పెడుతున్నారయ్యా ఈ ఆంక్షలు అని అడుగుతున్నా. అసలు జగన్ వచ్చి రైతుల్ని కలిస్తే తప్పేమిటి? అని అడుగుతున్నా. జగన్ వచ్చి రైతుల కోసం మాట్లాడితే తప్పేముంది? పోనీ రైతులు అగచాట్లు పడకుండా ఉండి ఉంటే, వారికి అసలు సమస్యలు లేకపోతే ఇక్కడికి ఇంత మంది ఎలా వస్తారు?. జగన్ వచ్చాడు కాబట్టి.. జగన్ వాళ్లకు తోడుగా నిలబడుతున్నాడు కాబట్టి.. వాళ్ల సమస్య ఇప్పుడైనా ప్రభుత్వం దృష్టికి కచ్చితంగా పోతుందని భావిస్తున్నాం. ఈ ప్రభుత్వాన్ని కుంభకర్ణుడి నిద్ర నుంచి లేపడం కోసమే ఇక్కడికి ఇన్ని వేల మంది వచ్చి తమ ఆక్రందన వినిపిస్తున్నారు.

**ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది?:**

ఇవాళ నేను అడుగుతున్నా. ఇవాళ ఇక్కడికి జగన్ వస్తున్నాడని తెలిసి 2 వేల మంది పోలీసులను మోహరించారు. ప్రతి గ్రామంలోనూ ఏ రైతూ ఇక్కడికి రాకూడదని కట్టడి చేయాలని చూశారు. 'మీరు కనుక ఈ కార్యక్రమంలో పాల్గొంటే రౌడీషీట్లు తెరుస్తాము' అని రైతులను బెదిరించారు. అయినా రైతులు స్వచ్ఛందంగా తరలి వస్తారు కాబట్టి, టూవీలర్స్‌పై ఎవరైనా వస్తే పెట్రోలు పోయవద్దంటూ బంక్‌ల యజమానులను ఆదేశించారు. - మిగతా2లో

# పోరాటాలతోనే హక్కుల సాధన

- నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి
- కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలి
- ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలి
- విశాఖ ఉక్కును కాపాడుకుందాం.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపు
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఒంగోలులో పాల్గొన్న రామకృష్ణ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ




**అంకుశం ప్రతినిధి విజయవాడ జులై 9**

భారతదేశంలోపోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు, సంయుక్త కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాటాల ద్వారానే మాత్రమే కార్మికులు తమ హక్కులను సాధించుకుంటారని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ శక్తుల ఎదుట కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ ల కారణంగా కార్మికులు కనీసం యూనియన్లను కూడా ఏర్పాటు చేసుకునే హక్కును కోల్పోతారన్నారు. - మిగతా2లో

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు
- ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు
- కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఈ డిసెంబర్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజధాని అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన - మిగతా3లో

## సీఎం చంద్రబాబు రేపు కొత్త చెరువులో పర్యటన

- ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపు



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జులై 9**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను ప్రణాళిక బద్ధమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విజయవంతం చేయాలని అన్నారుకొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల నందు మెగా పేరెంట్, టీచర్స్ మీట్ (పిటిఎం) కార్యక్రమానికి హాజరవుతున్నారని అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కొత్తచెరువు నందు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా - మిగతా2లో

# ప్రభుత్వాన్ని నిద్ర లేపడం కోసమే నా పర్యటన

-మొదటిపేజీ తరువాయి

జగన్ రైతులను కలిస్తే తప్పేమిటి?:

నేను అడుగుతున్నా. కేవలం 500 మంది మాత్రమే రావాలట!. అంటే, కేవలం 500 మంది రైతులు మాత్రమే నష్టపోయారా?. సమాధానం చెప్పండి. అసలు ఈ ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? ఎందుకు ఇన్ని ఆంక్షలు విధిస్తోంది?. జగన్ వస్తే తప్పేమిటి? నేను రైతులతో మాట్లాడితే, వారి సమస్యలు లేవనెత్తితే తప్పేముంది?.

రైతులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టే ఇన్ని వేల మంది ఇక్కడికి వచ్చి వాళ్ల ఆవేదన చెబుతున్నారు.

**ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు:**

ఇవాళ రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర రాని పరిస్థితి. వరి తీసుకుంటే దాదాపు రూ.300 నుంచి రూ.400 తక్కువకు అమ్ముకుంటున్న పరిస్థితి. మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు, చివరికి మామిడి.. ఏ రైతు పరిస్థితి చూసుకున్నా గిట్టుబాటు ధర రావడం లేదు. నేను అడుగుతున్నా. ఆంధ్ర రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో ఎక్కడైనా కూడా కిలో మామిడి రూ.2కే దొరుకుతుందా? అంత దుర్భర స్థితి ఈరోజు మన రాష్ట్రంలో చూస్తున్నాం. తమకు కిలో మామిడికి కనీసం రెండున్నర రూపాయలు కూడా రావడం లేదని ఇక్కడి మామిడి రైతులు చెబుతున్నారు.

**వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.29:**

ఇదే రైతన్నలకు ఇదే పంట, గత ఏడాది వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కేజీ రూ.29 పలికింది. ఇదే చిత్తూరు జిల్లాలో కిలో మామిడి రూ.22 నుంచి రూ.29 వరకు రైతులు అమ్ముకున్నారు. ఆ ప్రభుత్వం దిగిపోయిన తర్వాత ఈ సంవత్సర కాలంలో రైతుల బతుకులు తల్లకిందులయ్యాయి. వారు తీవ్ర కష్ట నష్టాల్లో కూరుకుపోయారు.

**కొనుగోలులో ఎందుకింత జాప్యం?:**

నేను అడుగుతున్నా. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానికి సూటిగా నా ప్రశ్నలు. అయ్యా చంద్రబాబునాయుడుగారూ, ఏటా మామిడి కొనుగోళ్లు మే 10 నుంచి 15వ తేదీ మధ్యలో మొదలు పెడతారు. మరి ఈ ఏడాది ఎందుకు అలా మొదలు పెట్టలేదు? జూన్ 3వ వారం వరకు కొనుగోళ్లు మొదలు కాలేదు. ఎప్పటిలాగే మే రెండో వారంలో మామిడి కొనుగోళు





జరిగే దిశలో ఈ ప్రభుత్వం చొరవ చూపక పోవడం వల్ల.. జూన్ 3వ వారం నాటికి మామిడి పంట మార్కెట్‌ను ముంచెత్తింది. రైతులంతా మామిడి పల్ప్ కంపెనీల వద్ద బారులు తీరాల్సిన దుస్థితి ఏర్పడింది. పల్ప్ ఫ్యాక్టరీలకు ఒకేసారి పంట మొత్తం తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో వాహనాల్లోనే మామిడి పంట కుళ్లిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు కేజీ మామిడి కనీసం రూ.3 లేదా రూ.2.50కి కూడా కొనే నాథుడు లేడు. ఇదే పెద్ద మనిషి చంద్రబాబును అడుగుతున్నా. 52 మామిడి పల్ప్ కంపెనీలు చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. నేను అడుగుతున్నా.. మే 10, 15వ తేదీన తెరవాల్సిన ఆ ఫ్యాక్టరీలు జూన్ 3వ వారం వరకు తెరవకపోతే మీరు ఏం గాడిదలు కాశారు?. నేను ఇదే చంద్రబాబును అడుగుతున్నా. ఎంత మంది రైతుల నుంచి ఈ ఫ్యాక్టరీలు కిలో మామిడి రూ.8కి కొన్నాయి. అలాగే మీరు గొప్పగా ప్రచారం చేస్తున్న అదనంగా రూ.4 ఎంత మంది రైతులకు ఇచ్చారు?. అయ్యా చంద్రబాబూ.. మీ పుణ్యాన ఈరోజు రైతులకు ఏ ఒక్కరికీ కూడా గిట్టుబాటు రాని పరిస్థితి.

# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు.

**టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి..**

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి.. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వచ్చేస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంటుంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది." అని చంద్రబాబు చెప్పారు.

**విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు..**

"వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రాన్రాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతిఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా.. అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు



ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగా వంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్ధతులు మార్చుకుంటే చాలా రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి. తక్కువ ఖర్చుతో వైద్యం అందాలి. ఇదంతా చేయాలంటే డేటా అవసరం.. అది టెక్నాలజీతోనే సాధ్యం. ఆయుష్మాన్ భారత్ డేటా మిషనుతో మన దగ్గరున్న డేటాను అనుసంధానం చేసుకోవాలి. ఇక విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్న నేటితరంలో టెక్నాలజీ వినియోగం చాలా అవసరం. నాణ్యమైన విద్యను.. తక్కువ ఖర్చుతో పేదలకు.. మధ్యతరగతి ప్రజలకు ఎలా అందించాల నే అంశాలను పరిశీలించాలి. ఇది టెక్నాలజీతో సులువు అవుతుంది. విద్యార్థులకు చక్కటి విద్యను అందించగలిగితే.. వారి భవిష్యత్తు అందంగా ఉంటుంది. పంటలు వేయడం మొదలుకుని.. పంట అమ్ముకునేంత వరకు రైతులు ఎలాంటి మెళుకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరం. భూసార పరీక్షలకు సంబంధించిన డేటా రైతులకు అందుబాటులో ఉంటే.. దానికి అనుగుణంగా సాగు చేస్తారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటారు. అలాగే డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. పండించిన పంటను మంచి ధరకు వచ్చేలా చూడాలి. ఇలా రైతుకు ప్రతి అడుగులోనూ టెక్నాలజీ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది." అని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజలకూ కెపాసిటీ బిల్డింగ్ అవసరమే..**

"ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగులో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానంలో ఉంది. రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఉంటాం. కెపాసిటీ బిల్డింగ్ అనేది ఉద్యోగులకే కాకుండా.. ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. ఇప్పుడు ప్రతిదీ ఆన్ లైనులోనే ఉంది. ఫైళ్ల క్లియరెన్సు కూడా ఆన్ లైనులోనే చేస్తున్నాం. మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ చేసే మెడ్ టెక్ జోన్ ఏపీలోనే ఉంది. ఇలాంటివి వేరే రాష్ట్రాల్లో లేవు. మెడ్ టెక్ జోన్ కు మరింత టెక్నాలజీ హంగులు అద్దడం ద్వారా మరింత ముందుకు తీసుకెళ్లాలి. అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం. ఈ యూనివర్శిటీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు రావాలి. దీనికి బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం ఆశిస్తున్నాం." అని చంద్రబాబు అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో ఈ తరహా భేటీ ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆనం అసంతృప్తికి కారణం అదేనా

**నెల్లూరు :** ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ అసంతృప్తి నేత మాత్రమేనా? జిల్లాలో తన మాట శాసనం అనుకుంటున్నారా? ఇంకా పాత కాలం నాటి రోజులుగా ఆనం రామనారాయణరెడ్డి భావిస్తున్నట్లుంది. సాక్షాత్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఎదుటే మంత్రి నారాయణపై అసంతృప్తిని వెళ్లగక్కి ఆనం రామనారాయణరెడ్డి తన ధైన శైలిని ఆయన మరోసారి చాటుకున్నారు. అందుకే సీనియర్ నేతలను పక్కన పెట్టి కొత్త తరం నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావాలన్న టీడీపీ అధినాయకత్వం ఆలోచన కరెక్టే అనిపిస్తుంది. ఈ సీనియర్లు తమదే ఆధిపత్యం కావాలని కోరుకుంటారు. ఫలితంగా పార్టీలో రాజకీయ ఇబ్బందులు తలెత్తక తప్పవు. అందుకే టీడీపీలో క్రమంగా సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారు.. నెల్లూరు నగరంలో నిన్న అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి వీఆర్ హైస్కూల్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. మంత్రి నారాయణ మున్సిపల్ నిధులు వెచ్చించి ఈ పాఠశాలకు మరమ్మతులుచేయించారు. దీంతో వీఆర్ మున్సిపల్ హైస్కూలు అని నామకరణం చేశారు. అందుకు ఆనం రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. తమ కుటుంబం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా ఉన్న వీఆర్ విద్యాసంస్థలను మున్సిపల్ స్కూలు అని ఎలా నామకరణం చేస్తారని లోకేశ్ ఎదుటే ప్రశ్నించారు. నారాయణ తన శాఖ నిధులతో ఖర్చు చేస్తే పేరు మారుస్తారా? అని నిలదీశారు. అంతేకాదు నారాయణ మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని బాగు చేస్తే మంచిదని హితవు పలికారు. ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలతో లోకేశ్ సయితం విస్తుపోయారు ఆనం రామనారాయణరెడ్డి కాంగ్రెస్ లో ఉన్ననాళ్లు మంత్రిగా ఉండి జిల్లాపై ఆధిపత్యాన్ని చెలాయించారు. అయితే 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన టీడీపీలో చేరారు. కానీ ఆ ఎన్నికల్లో గెలవలేకపోయారు. కానీ తనకు ఎమ్మెల్సీ సీటు కూడా ఇవ్వలేదని నాడు టీడీపీని వదిలేశారు. 2019 ఎన్నికలనాటికి వైసీపీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గం నుంచి టిక్కెట్ పొంది విజయం సాధించారు. అయితే జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. దీంతో అసంతృప్తికి గురయిన ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు ముందు నుంచే అధికార వైసీపీ ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తూ వార్తల్లోకి ఎక్కారు. అంటే మరోసారి పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. గతంలో టీడీపీని వదిలి వెళ్లినా ఆనం రామనారాయణరెడ్డిని చంద్రబాబు నాయుడు తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. ఆనం కుటుంబానికి నెల్లూరులో ఉన్న పేరు ప్రఖ్యాతుల దృష్ట్యా ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకుని ఆత్మకూరు నియోజకవర్గం టిక్కెట్ ను 2024 ఎన్నికల్లో కేటాయించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఆనం రామనారాయణరెడ్డికి మంత్రివర్గంలో చోటు కూడా కల్పించారు. అయితే తనకు ఇష్టంలేని దేవాదాయ శాఖను అప్పగించడం కొంత అసంతృప్తికి గురైన ఆనం అందులోనే ఉంటూ సర్దుకుపోతున్నారు. కానీ నెల్లూరు జిల్లాలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కాదని ఆనం రామనారాయణరెడ్డి కి మంత్రిపదవి ఇచ్చినా ఆయన తృప్తిపడనట్లే కనిపిస్తుంది.. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ హవా నడుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేశ్ కు నారాయణ సన్నిహితుడు కావడంతో జిల్లా అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఆనం రామనారాయణరెడ్డికి ఇబ్బందికరంగా మారింది. తన సొంత జిల్లాలో నారాయణ పెత్తనమేంటన్న అభిప్రాయం ఆయనలో బలంగా ఉన్నట్లుంది. అందుకే లోకేశ్ వేదికపైనే ఉన్నా ఏ మాత్రం సంకోచం లేకుండా విమర్శలు చేయడంతో నెల్లూరు టీడీపీలో విభేదాలు బయటకు భగ్గుమన్నాయి. ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది.

## పోరాటాలతోనే హక్కుల సాధన

-మొదటిపేజీ తరువాయి

8 గంటల పని విధానాన్ని కోల్పోయి మరింతగా శ్రమ దోపిడీకి గురవుతారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని, 32 మంది బలిదానంతో, వామపక్షాల ప్రజాప్రతినిధుల రాజీనామాలతో, రాష్ట్ర యువత నిరసనలతో ఏర్పడ్డ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయకుండా, ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు సొంత ఉక్కు గనులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈపాటికే తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని రైతాంగానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర కల్పించి, చట్టబద్ధత చేయాలన్నారు. దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గం, రైతాంగం, ప్రజా మద్దతును కూడగట్టుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శులు శ్రీరామ్ శ్రీనివాసులు, మహేష్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ఎస్ కే మాబు, ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, చీకటి శ్రీనివాసరావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు రేపు కొత్త చెరువులో పర్యటన

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో, పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తచెరువు లో కేవలం కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు మాత్రమే హాజరుకావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో ఆయా శాసనసభ్యులు పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జిల్లా పర్యటన మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ఇంకా అధికారికంగా అందలేదని అందిన వెంటనే తెలియజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలకు హాజరుకానున్నారని ఇందుకు సంబంధించి అన్ని బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ డైవర్షన్ చేయడం జరిగిందని, ఐదు లేక ఆరు డైవర్షన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అవసరాన్ని బట్టి మరికొన్ని రోడ్డు డైవర్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కేవలం పేరెంట్స్, టీచర్స్, స్టూడెంట్స్ మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోలీస్ భద్రతతో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. సజావుగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పోలీసు అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు.

పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కొత్తచెరువు మండల కేంద్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి హాజరుకానున్నారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా కొత్తచెరువులో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరుగుతున్నాయని అన్నారు.

## పోలీసుల్లారా.. చంద్రబాబు రేపు మిమ్మల్ని మోసం చేయొచ్చు

-మొదటిపేజీ తరువాయి

రేపు పోలీసులను కూడా చంద్రబాబు మోసం చేయొచ్చు. అప్పుడు కూడా నేనే మీ తరుపున పోరాటం చేయాల్సి వస్తుంది. ఒక్కటి గుర్తుంచుకోండి.. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు ప్రతి పోలీసు అధికారికీ ఒకటే చెబుతున్నా. అయ్యా ప్రతి పోలీస్ సోదరుడా.. మీకు కూడా సమస్యలుంటాయి. ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా.. పలికేది ఒక్క జగన్ మాత్రమే. పొగాకు రైతులకు సమస్య అయినా జగనే పలుకుతున్నాడు. మామిడి రైతుల సమస్యల పైనా జగనే పలుకుతున్నాడు. మిర్చి రైతులైనా జగనే పలుకుతున్నాడు. ఉద్యోగుల సమస్యలైనా.. వాళ్లకు మధ్యంతర భృతి (ఐఆర్) ఇవ్వాలన్నా, వేతనాల సవరణ (పీఆర్సీ) డిమాండ్ చేయాలన్నా, వాళ్లకు కరవు భత్యం (డీఏ) ఇప్పించాలన్నా, చివరికి చంద్రబాబునాయుడు హామీలను నిలదీస్తూ, ఆయన్ను గట్టిగా ప్రశ్నించాలన్నా, ఆయన సూపర్ సిక్సు, సూపర్ సెవెన్లు అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఎండగట్టాలన్నా.. జగన్ మాత్రమే ముందుంటాడు. ప్రతి పోలీస్ సోదరుడు దీన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. అధికారంలో ఉన్న ఆ ఎస్పీలు, డీఐజీలు, సీఐలు వీళ్ల మాటలు వినకండి. వీళ్ల ప్రలోభాలకు లొంగకండి. రేప్పొద్దున మీ సమస్యలపైనా ఇదే మాదిరిగానే చంద్రబాబు మిమ్మల్ని మోసం చేసి రోడ్డున పడేస్తే.. అప్పుడు జగన్ అనే వ్యక్తి ముందుకు వస్తాడు. లేదంటే ఈ రాష్ట్రంలో సమస్యల గురించి మాట్లాడేవాడు ఎవడూ ఉండడు. అసలు సమస్యలే లేనట్లు వక్రీకరిస్తారు. డ్రామాలాడతారు. తప్పుదోవ పట్టిస్తారు. అలా సమస్యలను గాలికి వదిలేసే పరిస్థితి వస్తుంది. ఇంకా అందరూ నష్టపోయే కార్యక్రమం కూడా జరుగుతుందని ప్రతి పోలీస్ సోదరుడికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నా. రేపు రాబోయేది జగన్ ప్రభుత్వం. గుర్తుంచుకోండి" అని హితబోధ చేశారాయన. కనీస గిట్టుబాటు ధర లేక తీవ్ర కష్ట నష్టాల్లో కూరుకుపోయిన మామిడి రైతులను బుధవారం వైఎస్ జగన్ పరామర్శించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌లో మామిడి రైతులను కలిసి, వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారాయన.

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలోని ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్, ఆస్పత్రి, క్లబ్ హౌస్ ఉండేలా చూడాలని ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ వినియోగం ఉండాలని దిశానిర్దేశం చేశారు. చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 35మంది మంత్రులు, 36 మంది న్యాయమూర్తుల క్వార్టర్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయని తెలిపారు.

**ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు**

ఆగస్టులో పది రోజుల పాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతిలో చట్టసభల జాతీయ మహిళా సాధికార సభ్యుల సదస్సు జరగనున్నట్లు తెలిపారు. ఏపీ ఆతిథ్యం ఇవ్వాలన్న లోక్‌సభ స్పీకర్ సూచనతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాతీయ సదస్సుకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 50మంది సభ్యులు పాల్గొంటారన్నారు.

## వల్లభనేని వంశీకి ఏమైంది...

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. తీవ్ర అస్వస్థతతో విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చేరారు. కొద్ది రోజుల కిందటే ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 135 రోజులపాటు ఆయన జైల్లో గడపాల్సి వచ్చింది.

# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ పై అనపర్తి మండల
# వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

- ప్రజలను నట్టేట ముంచిన బాబు-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి
- ఎన్నికల ముందు బాండ్ల షో, తర్వాత మోసపు గ్యారంటీ షో






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 09:** మోసాలకు పాల్పడడంలో చంద్రబాబు 40 ఏళ్ల ఘన చరిత్ర గల వ్యక్తిగా నిలిచారని వైయస్ఆర్‌సీపీ అనపర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దుయ్యబట్టారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. స్థానిక వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అనపర్తి మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారో వివరించాలన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందువల్ల జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని తెలిపేలా క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ కుటుంబం సగటున రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు నష్ట పోయారని, ఏయే పథకాలు నిపేయడం వల్ల నష్టపోయారో ,ప్రజలకు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు నడుంబిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ నాయకులు, నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11,12,13 తేదీలలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజులపాటు ధర్మవరంలో పాదయాత్ర!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 9:** ధర్మవరం పట్టణంలో ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 11వ, 12వ, 13వ తేదీలలో మూడు రోజులపాటు పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకు తిక్క స్వామి శివాలయం వద్ద నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. పదవి కాదు బాధ్యత గుర్తుచేసే పాదయాత్రగా వారు తెలిపారు. ఒక సంవత్సరం ప్రజాపాలన జరిపిన మంత్రి ప్రతి గుండెను తడిపే ప్రజాయాత్రతో మీ ఇంటి వద్దకు రానున్నారని తెలిపారు. ఈ పాదయాత్రలో అభివృద్ధిపై వివరణతో పాటు మీ సమస్యలను నేరుగా వినే అరుదైన అవకాశం ఉందని వారు తెలిపారు. జూలై 11వ తేదీన ఉదయం 7 వ వార్డు ,ఆరవ వార్డు, 17వ వార్డు ఉంటుందని, సాయంత్రం నాలుగు గంటలకు 18 వ, 19వ, 20వ వార్డులు, అదేవిధంగా జూలై 12వ తేదీన 22వ వార్డు, 21వ, 24 వ, 36వ, 38వ, 39వ వార్డులు ఉంటుందని, తదుపరి జూలై 13 వ తేదీన 37 వ వార్డు, 35వ, 34వ, 8వ, 9వ, పదవ వార్డులలో ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. కావున నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు కూడా ఈ పాదయాత్రలో పాల్గొని తమ వార్డు సమస్యలను కూడా తెలుపుకునే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు
# మెగా పీటీఎం2.0లో పాల్గొనాలి



- మీ పిల్లల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం ఇది.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- మెగా పీటీఎంకి ఎమ్మెల్యే సునీతకు విద్యాశాఖ అధికారుల ఆహ్వానం
- ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండకూడదని ఆదేశం
- గ్రీన్ పాస్ పోర్ట్ గురించి అవగాహన కల్పించాలని సూచన

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 9:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెస్తోందని.. అందులో భాగంగా నిర్వహించే మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఎస్ఎస్ఏ పీఓ శైలజ ఇతర అధికారులు ఎమ్మెల్యే సునీతను అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ కు ఆహ్వానం పలికారు. అలాగే గ్రీన్ పాస్ పోర్టులను ఆవిష్కరించారు. గురువారం రోజు చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. మెగా పీటీఎం2.0ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు పండగ వాతావరణంలో ఈ సమావేశాలు ఉంటాయన్నారు. ఇతర పనులు ఉన్నాయని.. తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావద్దన్నారు. ఇక్కడ మీ పిల్లలకు సంబంధించిన అనేక విషయాలు, ప్రభుత్వం విద్యా పరంగా చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఒక్కరోజు సమయం కేటాయించాలన్నారు. పిల్లల ప్రగతి నివేదికలను మీకు తెలియడంతో పాటు ఆటలు, సాంస్కృతిక, ఇతరత్రా రంగాల్లో కనబరిచిన ప్రతిభ గురించి తెలుసుకుంటారన్నారు. ఆరోగ్యపరంగా పరీక్షలు చేయించి వారి వివరాలు పొందుపరుస్తారన్నారు. అదే సమయంలో తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తారన్నారు. విద్యాసంస్థల ప్రాంగణంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందం ఫోటోలు తీసుకోవడం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిటికంటే ముఖ్యంగా తల్లిపేరుతో ఒక మొక్కను విద్యార్థికి అందజేస్తారని..అది పెంచే బాధ్యత వారిదేనన్నారు. అందుకే ఇందుకోసం గ్రీన్ పాస్ పోర్ట్ కూడా ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు...

## ఇద్దరి బాలికలు అదృశ్యం కేసు దర్యాప్తులో సిఐ దొరరాజుని ప్రశంసించిన జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు

టెక్నికల్ టీం సపోర్ట్ తో 24గంటల్లోకేసును చేదించిన పోలీసులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 09:** సోమవారం రాత్రి అంగర పోలీస్ స్టేషన్ కి ఓ పిర్యాదు వచ్చింది. 8వ తరగతి చదువుతున్న ఇద్దరి బాలికలు స్కూల్ కి వెళ్లి ఇక కనిపించడం లేదన్నది ఆ పిర్యాదు సారాంశం. చుట్టు పక్కల మొత్తం వెతికారు. అయినా వారి జాడ తెలియలేదు. దీంతో పోలీస్ లను ఆశ్రయించారు. తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం గా ఉంది. అంగర ఎస్.ఐ హరీష్ కుమార్ విషయాన్ని మండపేట రూరల్ సీఐ పీ. దొరరాజు దృష్టికి తీసుకువచ్చారు. మైనర్ బాలికకు సంబంధించిన విషయం కావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, రామచంద్రపురం డీఎస్పీ బి. రఘువీర్ లు టెక్నికల్ టీం తో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఇక కేసు చేదనకు రంగం లోకి దిగిన సీఐ దొర రాజు నాలుగు బృందాలును ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజ్ ఆధారం గా వారు రైల్వే స్టేషన్ కు వెళ్లినట్లు గుర్తించారు. ఇదే సమయంలో బాలికలు ట్రైన్ లో ఒకరి ఫోన్ నుండి ఒక బంధువు కు ఫోన్ చేసి మాట్లాడిన లీడ్ దొరికింది. అయితే ఆ నెంబర్ కు పోలీస్ లు ప్రయత్నించగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో టెక్నికల్ టీం సపోర్ట్ తో టవర్ లొకేషన్ సేకరించారు. అది విజయవాడ దాటిన తరువాత రైల్వే ట్రాక్ సమీపం నుండి మాట్లాడినట్టు నిర్ధారణ అయ్యింది. దీంతో ఆ సమయంలో అక్కడ నుండి ఏమేం ట్రైన్ లు ఉన్నాయో పరిశీలించారు. వారి పరిశీలనలో కాకినాడ తిరుపతి ట్రైన్ లో ఉండేందుకు అవకాశం ఉందని భావించారు. దీంతో రైల్వే పోలీసులను అప్రమత్తం చేశారు. మరోవైపు కాకినాడ తిరుపతి ట్రైన్ ఎక్కి పరిశీలన చేసే విధంగా మరో టీం ను సీఐ సిద్ధం చేశారు. బాలికల ఫోటోలను వారు దగ్గర పెట్టుకుని వాటిని చూసుకుంటూ ప్రతి భోగి నీ వెతకడం మొదలు పెట్టారు. అయితే చివరకు వచ్చే సరికి ఏసీ బోగీ రావడంతో లింక్ ఆగిపోయింది. ఇక మిగిలినవి ఏసీ బోగీలు, జనరల్ బోగీలు మాత్రమే. ఇంకో వైపు రైల్వే పోలీస్ లను జిల్లా ఎస్పీ అప్రమత్తం చేయడంతో తరువాతి స్టేషన్ వచ్చే వరకు అందరూ ఎదురు చూశారు. ఒంగోలు లో ట్రైన్ ఆగడంతో ప్రత్యేక టీం, రైల్వే కానిస్టేబుళ్లు వెంటనే భోగి దిగి జనరల్ భోగి నీ తనిఖీ చేయడంతో సరిగ్గా అందులో పట్టుబట్టారు. ఫోటో లు ఆధారంగా ఇద్దరు బాలికలను గుర్తించారు. అధునాతన సాంకేతికత, పోలీస్ తెలివితేటలు మొత్తానికి పనిచేశాయి. దీంతో బాలికలు ఇద్దరిని క్షేమంగా తల్లిదండ్రులు కు అప్పగించారు. ఇంట్లో నిబంధనలు ఎక్కువగా ఉండేసరికి స్కూల్ పై విరక్తితో, తిరుపతి వెళ్ళి అక్కడ ప్రశాంతంగా గడపాలని అనుకుని బాలికలు ఈ ప్రయత్నం చేసినట్లు పోలీస్ ల ప్రాధమిక నిర్ధారణలో తెలియవచ్చింది. వారితో పాటు గోల్డ్ చైన్ , చెవి దిద్దులు , వెండిపట్టీలు కూడా తల్లి తండ్రులకు అప్పగించారు , ఈ మొత్తం వ్యవహారాన్ని చేధించేందుకు పోలీసులకు నాలుగున్నర గంటల సమయం పట్టింది. ఈ మేరకు మండపేట రూరల్ సీఐ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరిగిన విషయాన్ని డీఎస్పీ రఘువీర్ మీడియాకి తెలియజేశారు. కేసు చేదనలో సీఐ దొర రాజు కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. ఇంకా కేసు చేదనకు సహకరించిన అంగర ఎస్ఐ హరీష్, మండపేట రూరల్ ఎస్ఐ కిషోర్, ఇతర సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. మీడియా సమావేశంలో ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి పాల్గొన్నారు.


## ధర్మవరం లో సిఐ టీయూఆధ్వర్యంలో ర్యాలీ





**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 9:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్మవరంలో ప్రజా సంఘాల కార్మికులు, కర్షకులతో పాటు, స్కీం వర్కర్లు, విద్యార్థి సంఘాలు, చేనేత కార్మికులతో, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగినది. ధర్మవరం సిఐటియు ఆఫీస్ వద్ద నుంచి పట్టణంలోని ప్రధాన రహదారి లందు ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్ నందు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, ఏ పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష ,సిఐటియు మండల కో కన్వీనర్ టి,అయూబ్ ఖాన్, డి, చంద్రకళ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏ మారుతి ,పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానమేత్రం ఇవ్వాలని ,కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం ఆపాలని ముఖ్యంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎల్ఐసి, బ్యాంకింగ్, అదేవిధంగా విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపచేయాలని, శ్రీ సత్యసాయి జిల్లా వాటర్ వర్క్స్ వారికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని ,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు కనీస వేతనం అమలు చేయాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ, వర్తింపచేయాలని వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ,అంగన్వాడి వర్కర్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంగన్వాడీలకు ఒక యాప్ను పర్మనెంట్ చేయాలని ,కార్మికులకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గిట్టుబాటు ధర విషయంలో చట్టం చేయాలని ,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినం కల్పించాలని, 600 రూపాయలు కూలి ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని దేశ వ్యాపా సమ్మె పిలుపులో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలపడం జరిగినదని రాబోయే కాలంలో కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దు చేసే వరకు సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో....బొగ్గు నాగరాజు, జయ ,అనిల్, ఏం బాబు, ఈశ్వరయ్య, నరేష్, ఖాదర్ బాషా, హరి, అరుణ, వేదవతి ,గంగా రత్న, చిట్టెమ్మ ,యాదవ్ వీధి సరస్వతి ,చౌడమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

# బిగ్, జనతా క్యాంటిన్ లలో
# నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి

టిటిడి ఈవో జె. శ్యామలరావు.





**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 9:** తిరుమలలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు బిగ్, జనతా క్యాంటిన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు కోరారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గుర్తింపు ఉన్న హోటళ్ల నిర్వాహకులతో బుధవారం టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మ్షాట్లాడుతూ, శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారని, వారికి సేవా దృక్పథంతో నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, లాభాపేక్ష లేకుండా నిర్ధేశించిన ధరలకు అందించాలన్నారు. తిరుమలలో బిగ్, జనతా క్యాంటిన్ల నిర్వహణ కోసం గత నెల 23వ తేదీ నోటిఫిషన్ జారీ చేశారు. సదరు ఈవోఐ సంబంధించిన సందేహాలపై గుర్తింపు ఉన్న హోటళ్ల నిర్వాహకులు తమ ఆసక్తిని వ్యక్తం చేసేందుకు (EOI)/ ఫ్రీ బిడ్ మీటింగ్ ను టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు, టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్. వెంకయ్య చౌదరి నిర్వహించారు. తిరుమలలో బిగ్, జనతా హోటళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పాటించాలని, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరల ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని వారిని ఈవో, అదనపు ఈవో కోరారు. నిర్ధారించిన నియమాలకు లోబడి బిగ్, జనతా క్యాంటిన్ లో కేటాయింపు ఉంటుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో బిగ్, జనతా హోటళ్ల నిర్వహణలో టెండర్ ప్రాసెస్ మరియు తదితర నియమ నిబంధనలను గుర్తింపు, ఆసక్తి ఉన్న హోటళ్ల నిర్వాహకులు నివృత్తి చేసుకున్నారు. హోటళ్ల నిర్వాహకులు పలు సందేహాలు వ్యక్తం చేయగా వాటిని టిటిడీ ఈవో, అదనపు ఈవో నివృత్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎఫ్.ఏ.ఓ రవి ప్రసాదు, తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆసక్తి , గుర్తింపు ఉన్న పలు హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్స్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 09:** అనపర్తి మండలం కుతుకులూరు పిహెచ్ సి లక్ష్మీ నరసాపురం గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలనందు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ డి. దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ క్షయవ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థులందరికీ టీబి వ్యాధి లక్షణాలు, పరీక్ష విధానం, మందులు వాడు విధానం, వ్యాధి నివారణ చర్యలు గురించి ఆరోగ్యం విద్య బోధన చేయడం జరిగింది. తక్కువ బిఎమ్ఐ ఉన్నవారికి, డయాబెటిక్ మరియు పొగాకు ఉత్పత్తులు వాడేవారికి మరియు ఇతరత్రా వ్యాధుల ఉన్నవారికి 60 సంవత్సరములు పైబడిన వారికి పాత క్షయ వ్యాధిగ్రస్తులు కేసులు వారికి వారి కుటుంబ సభ్యులకి టీబి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.అలాగే టీబి సూపర్వైజర్ మహేష్ బాబు మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెయ్యి రూపాయలు చొప్పున ఎకౌంట్లో పోషణ నిమిత్తం జమ చేయబడతాయని తెలియజేశారు నిశ్చయమిత్ర కార్పొరేట్ సంస్థల నుంచి ఇండస్ట్రీస్ నుంచి క్షయ వ్యాధిగ్రస్తుల అదనపు పౌష్టికాహారం అందించే విధంగా చూస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీబి సూపర్వైజర్ బి.మహేష్ బాబు, ఎం పి హెచ్ ఎస్ జీ.బాబు , ఎంపిఎచ్ఎస్ కె.శ్రీనివాస్,ఎమ్ఎల్ఎచ్ పి పి.నాగమణి ,ఎన్ పి ఎస్.కె సబీరా , ఎం పి హెచ్ ఎ విజయరాజు , గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## కృష్ణ, గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు

**ఎంపీ కేశినేని శివనాథ్**

**ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద జలహారతి**

**గోదావరి జలాలకు హారతి ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**





**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 9:** : దేశంలోనే తొలిసారిగా నదుల అనుసంధానం చేసి చూపించిన అపర భగీరథుడు. పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబునాయుడు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం దగ్గరకు వచ్చిన గోదావరి జలాలకు బుధవారం జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కలెక్టర్ లక్ష్మీశా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ పట్టిసీమ ను వట్టిసీమ చేశాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావటం వల్లే నదులకి జలకళ సంతరించుకుందన్నారు. గోదావరి, కృష్ణ నదుల అనుసందానం వల్ల కృష్ణా డెల్టా దిగువ భాగాన ప్రజలు, రైతులకు అవసరమైన తాగు, సాగునీటి కష్టాలు ఇబ్బందులు తొలిగాయన్నారు. కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం చంద్రబాబు కష్టానికి ఫలితమని చెప్పారు. గత ప్రభుత్వం పంటల సంగతి కాదు కదా... కనీసం తాగటానికి నీళ్లివ్వండని మొరపెట్టుకున్నా కనికరించలేదన్నారు. ప్రతి సంవత్సరం సముద్రంలో వృథాగా కలుస్తున్న వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సఫలీకృతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజ, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి జంపాల సీతారామయ్య, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు ,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ వైద్యవిద్య గ్రాడ్యుయేట్లను ఆదుకోండి

**- హోంగార్డుల జీతాల పెంపునకు చర్యలు తీసుకోండి**

**-సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 9:** విదేశీ వైద్య విద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఎదుర్కోంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. వైద్యవిద్యలో విదేశాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఏపీకి చెందిన విద్యార్థులకు ఏపీ వైద్య మండలి శాశ్వత రిజిస్ట్రేషన్ నిరాకరిస్తోందని, ఈ నిబంధనను సవరించేలా చూడాలని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు. వైద్య నిపుణుల కొరత ఉన్న ప్రస్తుత తరుణంలో ఏపీఎంసీ నిబంధనల్ని మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ లాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే నిబంధనల్ని సవరించారని తెలిపారు. హోంగార్డుల సమస్యలపైనా రామకృష్ణ వినతిపత్రం అందించారు. వారి జీతాల పెంపుదలతో పాటు పోలీస్ ఎంపికలో కోటా అమలు, ఏపీ, తెలంగాణలో స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ... జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న

**- పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.**

**- బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ... జిల్లా ఎస్పీ.**





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జూలై 9:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువుకు ఈనెల 10 న ( గురువారం) మెగా పేరెంట్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కొత్త చెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు ఈ నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేస్తున్నారని వారి పర్యటనలో ఎటువంటి లోపాలు లేకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశించారు పుట్టపర్తి లోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో బుధవారం బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం ఎస్.పి రత్న చేశారు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ... సత్యసాయి ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి , మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించే రూట్ & రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , జూనియర్ కళాశాల మరియు బాలుర, బాలికల పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే, పోలీస్ అధికారులు, మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పి రత్న సూచించారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని వెళ్లాలన్నారు. సీఎం గారి కార్యక్రమంలో, విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారన్నారు. ఫుడ్ కోర్ట్ ,వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ప్రాంతాలలో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.
సీఎం గారి పర్యటన కార్యక్రమం ముగిసి తిరిగి వెళ్లే వరకు వారికి కేటాయించిన విధులలో ఉండాలన్నారు. అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేసే విధంగా చూడాలని ఎస్పీ రత్న అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ రత్నతెలిపారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, ఇలియాజ్ అహ్మద్, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, శివన్నారాయణ స్వామి కె.వి మహేష్, హేమంత్ కుమార్, మహబూబ్ బాషా, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సిఐలు , ఏ ఆర్ %= ఆ% లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు వరకు ఎస్పీ గారితో పాటు ,సీఎం భద్రత సిబ్బంది కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 09:** విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ ని సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్,రాజమహేంద్రవరం ఎంపీ,బిజెపి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,ఎమ్మెల్సీ సొము వీర్రాజు,బిజెపి ఎమ్మెల్యేలు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్





**మరి సిగ్గులేకుండా ఎలా పోటీ చేశావ్..**

**మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న**

**నారాయణపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 9:** అనంతపురం నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలోని నారాయణపురం పంచాయతీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు మంచి స్పందన కనిపించింది. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. అంతే కాకుండా రాష్ట్రానికి ముఖ్యమైన చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఇప్పటికి 8.50 లక్షలు ఉద్యోగాలు కూడా వచ్చాయన్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి డంపింగ్ యార్డ్ తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేశారని అయితే సిగ్గు లేకుండా మళ్లీ ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పారని విమర్శలు చేశారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, 80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. నారాయణపురం పంచాయతీలోని ఈ ఏడాదిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మరో రెండు కోట్ల రూపాయల పనులు చేపట్టినట్లు వివరించారు. నారాయణపురం పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఏడాది కాలంలోనే ఇంత అభివృద్ధి చేసామని.. కచ్చితంగా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తారన్నారు. పదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని.. ఏపీ నెంబర్ వన్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అది చేసి చూపిస్తారని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల రఘు, బాలా, ఈశ్వరయ్య, వడ్డే హరి, వెంకట లక్ష్మీ, వరాలమ్మ, హాజీ, నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, జయరాం నాయక్, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ: మంత్రి నాదెండ్ల

**కూటమి ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది.**




సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ధాన్యం కొనుగోళ్ల బకాయిలకు రూ.672 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ బకాయిలు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయంతో సుమారు 30,988 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

## జాతీయ అవార్డు పొందిన ధర్మవరం చేనేత కళా కారులు డిజైనర్ జూజారు నాగరాజు కు సత్కారం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 9:** ధర్మవరం చేనేత డిజైన్ కళ లో సిద్ధహస్తుడు డిజైనర్ జూజారు నాగరాజు కు జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా ధర్మవరం లో రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ బుధవారం సాయంత్రం తమ కార్యాలయం లో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు ధర్మవరం చేనేత రంగానికే గొప్ప కీర్తి ని తెస్తుందని గిర్రాజు నాగేష్ పేర్కొన్నారు.